## 17న పెద్దపల్లి జిల్లా సిపిఐ మహాసభలు




మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



# వరి నాట్లకు వలస కూలీలు

### బీహార్, యూపి, మహారాష్ట్ర నుంచి కూలీల రాక
### గ్రామాల్లోనే బస, రోజుకు ఐదెకరాల్లో నాట్లు

**ప్రజాపక్షం/గంగాధర:** ఒకప్పుడు గ్రామాల్లో వరి నాట్లు మొదలయ్యాయంటే సందడి నెలకొనేది. ముఖ్యంగా మహిళలు వేరే పనికి వెళ్లకుండా వరి నాట్లపైనే దృష్టిపెట్టేవారు. ఇప్పుడు అందుకు భిన్నమైన వాతావరణం పల్లెల్లో చోటు చేసుకుంది. గంగాధర మండలంలో వరి నాట్లు వేసేందుకు కూలీలు దొరకక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గత మూడు, నాలుగేళ్లుగా రైతులు వలస కూలీలు, యంత్రాలపైనే ఆధారపడుతున్నారు. యంత్రాల కొరత, కొన్ని భూముల్లో యంత్రాలు నాట్లు వేసే పరిస్థితి లేకపోవడంతో మనుషులతో నాట్లు వేయిస్తే పంట ఎక్కువగా వస్తుందని రైతులు కూలీల కోసం ఎదురు చూస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన గచ్చిరోలి, చంద్రాపూర్, పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తర ప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఒడిస్సా రాష్ట్రాల నుంచి కార్మికులు వరి నాట్లు వేసేందుకు గ్రామలకు వలస వస్తున్నారు. కొంత మంది స్థానికులు ఆయా ప్రాంతాలకు చెందిన వలస కార్మికులను గ్రామాలకు తీసుకువచ్చి వారికి ఆశ్రయం కల్పిస్తున్నారు. వారితో ఎకరానికి ఇంత అని ఒక ధరను ఒప్పందం చేసుకుని రైతుల నుంచి ఎక్కువ మొత్తం తీసుకుని వరి నాట్లు వేయిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వరి నాట్లు ఊపందుకున్నాయి. లక్ష్మి దేవిపల్లి, బూరుగుపల్లి, లింగంపల్లి, ర్యాలపల్లి, కొండాయపల్లి తదితర గ్రామాల్లో వలస కూలీలు నాట్లు వేస్తుండడంతో వలస కూలీలకు మరింత డిమాండ్ పెరిగింది. ఒక్కో గ్రూపులో 18 మంది చొప్పున నలుగురు పురుషులు, 14 మంది మహిళా కూలీలు ఉంటున్నారు. నాటు వేసేందుకు ఎకరాకు ఐదు వేల నుంచి 5500, డిమాండ్ అధికంగా ఉన్న గ్రామాల్లో ఆరు వేల రూపాయల వరకు తీసుకుంటున్నారు. 18 మందితో ఉన్న ఒక గ్రూపు రోజుకు నాలుగు నుంచి ఐదు ఎకరాల్లో వరి నాట్లు వేస్తుంది. నలుగురు పురుషులు వరి నారును మోసి వరుసల్లో పెడితే మహిళలు నాట్లు వేస్తారు. డిమాండ్ బట్టి ఒక్కో రైతుకు ఒక్కో తేదీ ఇస్తూ బుకింగ్ చేసుకుని వరి నాట్లు వేస్తున్నారు. డబ్బులు పోయినా పర్వాలేదు కానీ సకాలంలో నాట్లు వేయాలనే ఆలోచనతో రైతులు వలస కూలీలకు అడిగినంత డబ్బు ఇచ్చి నాట్లు వేయించుకుంటున్నారు. వీరి రాకతో కూలీల కొరత తీరిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



**నాలుగేళ్ల నుంచి వస్తున్నాం**

**రుసబ్ కన్న, వలస కూలీ(చంద్రాపూర్, మహారాష్ట్ర)**

ఇక్కడ పుష్కలంగా నీళ్లున్నాయి. వ్యవసాయం మంచిగా సాగుతుంది. చేతి నిండా పని దొరుకుతున్నదని నాలుగేళ్ల నుంచి ఇక్కడికి వస్తున్నాం, ఇక్కడ ఆడవాళ్లు నాట్లు చేస్తారు కానీ, మా దగ్గర మగవాల్లే నాటు వేస్తారు. ఆ అనుభవంతోనే ఇక్కడ చకచక వరి నాట్లు వేస్తున్నాం, మంచి కూలీ వస్తుంది.

**కూలీల కొరత తీరింది**

**ఎట్టెపు అజయ్, యువరైతు,చెర్లపల్లి (ఆర్)**

రైతులంతా ఒకేసారి వరి నాట్లకు సిద్ధమయ్యారు. దీంతో గ్రామాల్లో కూలీల కొరత తీవ్రంగా ఉంది. ఈ పరిస్థితిలో ఇతర రాష్ట్రాల నుంచి వరి నాట్లు వేసేందుకు మహిళలు, పురుషులు రావడంతో పల్లెల్లో కూలీల కొరత తీరింది. వీరు నాట్లు త్వరగా వేస్తున్నారు. ఉదయం 6 గంటలకే వచ్చి సాయంత్రం 7 గంటలదాకా వరి నాట్లు వేస్తున్నారు. డబ్బులు పోయినా పర్వాలేదనే అభిప్రాయంతో చాలా మంది రైతులు వలస కూలీలతో నాట్లు వేయించుకుంటున్నారు.

## బాసర ఐఐఐటిని
# అభివృద్ధి చేస్తాం

### మంత్రి కొండ సురేఖ..

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ(ఆర్జీయూకేటీ) ని మరింత అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ,అటవీ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.శనివారం ఆమె బాసర పర్యటన సందర్భంగా యూనివర్సిటీ అభివృద్ధిపై ఆర్జీయూకేటీలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు.బాసర ఐఐఐటీలో విద్యార్థులకు ఉత్తమ వసతులు,సాంకేతిక పరిజ్ఞానం కలిగిన విద్యా విధానాలు అందుబాటులోకి తీసుకువస్తామని చేప్పారు.దేశంలోని ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు ఈ యూనివర్సిటీ ప్రతిష్టను పెంచుతున్నారని తెలిపారు.యూనివర్సిటీలో ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, బోధన, బోధనేతర అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. త్వరలో మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం కానుందని పేర్కొన్నారు.విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ సమస్యలు తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగేష్, ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, ఆనంద్‌రావు పటేలఎస్పీ జానకీ షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, గోవర్ధన్, మురళీ దర్శన్, ఆఅధికారులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



## కమ్యూనిస్టు ఉద్యమానికి
# గంగారం జీవితమే పాఠం




**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని విజ్ఞాన్ భవన్‌లో బాశెట్టి గంగారం 19వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు చిప్ప నరసయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో గంగారం కీలక పాత్ర పోషించారని తెలిపారు. గిరిజన పోరాట నాయకుడు కొమరం భీమ్‌ను పట్టించిన విప్లవద్రోహి మడావి కుద్దును, కమ్యూనిస్టు పార్టీ ఆదేశాల మేరకు గంగారం గారు తుదించారని చెప్పారు. మూడు దఫాలు జిల్లా కార్యదర్శిగా సేవలందించారని గుర్తు చేశారు. బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతూ, గంగారం 1962, 65 మధ్య ఎంఎల్‌సిగా, బెల్లంపల్లి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా పనిచేశారని తెలిపారు. ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్ మాట్లాడుతూ, పోశెట్టి మరణానంతరం జరిగిన ఉపఎన్నికల్లో గంగారం భారీ మెజారిటీతో గెలిచి ఆసిఫాబాద్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టారని చెప్పారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన గంగారం అక్రమ డిస్మిస్సులను వ్యతిరేకిస్తూ డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి ఉద్యోగాలు కల్పించారన్నారు. బెల్లంపల్లి చంద్రవెల్లి గ్రామ ప్రజలకు ఓటుహక్కు కల్పించి, తొలి సర్పంచ్‌గా సిపిఐ అభ్యర్థిని గెలిపించేందుకు న్యాయపోరాటం చేసిన ఘనత గంగారందేనన్నారు. ప్రజాసేవ కోసం ఆయన జీవితం నిదర్శనంగా తీసుకొని యువ నాయకులు ప్రజా పోరాటాల్లో ముందుండాలని కమ్యూనిస్టు నేతలు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బొంతల లక్ష్మి నారాయణ, గుండా చంద్రమాణిక్యం, కొండు బాణేష్, బొల్లం సోనీ, గోలేటి రాజలింగు, బండారి శంకర్, బూర్ల సమ్మన్న, గుండా ప్రశాంత్, నస్పూరి సందీప్, గుండా శంకర్, కొండు సాయికుమార్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# దొంగతనం చేసి పట్టుబడ్డ యువకుడు

ప్రజాపక్షం/చొప్పదండి: చొప్పదండి పట్టణంలోని రాగంపేట గ్రామానికి చెందిన కొలిపాక మధు కుమార్ అనే యువకుడు దొంగతనం కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చొప్పదండి ఎస్ఐ నరేష్‌రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆన్‌లైన్ గేమ్స్, వివిధ చెడు వ్యసనాలకు బానిసై ఉచితంగా డబ్బు సంపాదించాలని కోరికతో ఆన్‌లైన్లో బెట్టింగ్ యాప్స్ వాడుకుంటూ డబ్బు సరిపోకపోవడంతో దొంగతనం చేయాలని బావించి రాగంపేట గ్రామంలోని కొమురయ్య ఇంటిలో ఈ నెల 8న పట్టపగలు ఇంట్లో ఎవరూ లేని సమయంలో లోపలికి ప్రవేశించి తాళం వేసి ఉన్న బీరువాను పగలగొట్టి అందులో దాచి ఉంచిన ఒక తులం బంగారం, 22 వేల రూపాయల నగదు దొంగిలించాడు. బాధితులు




ఇచ్చిన ఫిర్యాదు మేరకు చొప్పదండి ఎస్ఐ తమ సిబ్బందితో దర్యాప్తు నిర్వహించి శనివారం వ్యక్తిని సిసి కెమెరాల ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన యువకుడి నుంచి బంగారం, డబ్బులు రికవరీ చేసి కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసు చేదించడంలో కృషి చేసిన ఎస్ఐ నరేష్‌రెడ్డిని, సిబ్బంది ఏఎస్ఐ సమ్మయ్య,అనిల్ కుమార్, బి.శ్రీధర్, ఎండి ఖలీఫాలను సిఐ ప్రదీప్ కుమార్ అభినందించారు.

## ఉనికి కోసమే పుట్ట మధు మంత్రిపై అర్థరహిత ఆరోపణలు



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం మాట్లాడుతూ ఒక ప్రేమ జంట వ్యవహారానికి సంబంధించి పోలీసులు ఎంక్వయిరీ లో భాగంగా వెళ్లిన ఘటనలో బిఆర్ఎస్ నాయకులు పోలీసు ఉన్నతాధికారులతో దురుసుగా ప్రవర్తించి వాగ్వాదానికి దిగగా అట్టి వ్యక్తులను పోలీసు అధికారులు చట్టరీత్యా అరెస్టు చేయగా ఆ వ్యవహారాన్ని కూడా మంత్రి శ్రీధర్ బాబు,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుపై రుద్దడం సిగ్గుచేటని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న కాలంలో ఎందరో కాంగ్రెస్ కార్యకర్తలపై అక్కరకు రాని కేసులు పెట్టి హింసించిన చరిత్ర కమాన్పూర్ మాజీ జెడ్పిటిసి పుట్ట మధుది అని,ఎంతో మందిని క్రూరంగా హింసించి,భయభ్రాంతులకు గురిచేసి,సస్యశ్యామలంగా ఉన్న మంథని నియోజకవర్గంలో ఎన్నో హత్యలతో రక్తసిక్తం చేసిన నీ పాలనను మంథని ప్రజలు ఇంకా మరువలేదన్నారు.నీ అనుచరుడు బిఆర్ఎస్ కార్యకర్త పోలీసులతో ప్రవర్తించిన వీడియోలు మంథని ప్రజలందరూ చూసి చీదర అయినా సిగ్గు లేకుండా కేవలం ఉనికి కోసమే మంత్రిపై,మంత్రి కుటుంబంపై అర్థరహిత ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.ఒక్కసారి అవకాశం ఇచ్చినందుకే మంథని ప్రజలకు నీ మేక వన్నె పులి వ్యవహారాలు తెలిసి నిన్ను వద్దనుకొని అభివృద్ధి కాంక్షించి మళ్లీ దుద్దిళ్ల కుటుంబానికి పట్టం కట్టిన చరిత్ర మంథని ప్రజలని,మంథని నియోజక వర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు,24 గంటల్లో ఏ సమయంలో ఏ ఆపద వచ్చిన వెంటనే స్పందించి పరిష్కారం చేసే టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు గురించి మంథని ప్రజలందరికీ తెలుసన్నారు.మరో మారు దుద్దిళ్ల కుటుంబం పై ప్రజల్లో ఉనికి కోసం అర్థరహిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని మా నాయకుడు నేర్పిన సంస్కారంతోనే మీలాగా అడ్డగోలుగా మేము మాట్లాడలేకపోతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్,ముత్తారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ,మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బిసి డిక్లరేషన్‌పై సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజాపక్షం/చొప్పదండి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం అమలు చేయుటకు మంత్రి మండలి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యంల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటి స్వరూప ఆద్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కామారెడ్డి సభలో ఇచ్చిన డిక్లరేషన్ ప్రకారం బిసిలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించుటకు ఆర్డినెన్స్ తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వానికి అందరి ఆశీస్సులు ఉండడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బిసి అభ్యర్థులను గెలిపించి నిబద్దతతో పరిపాలన అందిస్తున్న రేవంత్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజాన పురం చందు, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్, మాజీ ఎంపిపి వొల్లాల కృష్ణహరి, మాజీ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్, రైతులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలుస్తా

ప్రజాపక్షం/జమ్మికుంట: నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం ఇంటింటికీ సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంతో మండలంలోని మాచనపల్లి, జగ్గయ్యపల్లి, అంకుశాపూర్, కోరపల్లి, బిజిగిరి షరీఫ్, వావిలాల, నగురం, నాగారం, ఇల్లందకుంట మండలంలో రాచపల్లి, మర్రివానిపల్లి, మల్యాల, లక్ష్మాజిపల్లి, కనగర్తి, ఇల్లందకుంట గ్రామాలలో సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మడిపెల్లి గ్రామానికి చెందిన వొల్లాల రవి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. ప్రజల సమస్యలపై మాట్లాడితే కేసులు, అరెస్టులు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పోరాటాలను అణచాలని చూస్తోందని, ప్రజలంతా తిరిగి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ది చెబుతారన్నారు. బిఆర్ఎస్ నాయకులు తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, పింగిళి రమేష్, సత్యనారాయణరావు, మనోహర్‌రావు, పొనగంటి సంపత్, తోట లక్ష్మ ణ్, తిరుపతిరావు, పర్లపల్లి రమేష్, ఇల్లందకుంట మండలంలో సరిగొమ్ముల వెంకటేష్, చుక్క రంజిత్, పోడేటి రామస్వామి, కొమురెల్లి కుమార్, అశోక్, అశోక్, మొగిలి, దిలీప్ రెడ్డి, రాజు, మహేందర్, రాకేష్, ఐలయ్య, రామ్ స్వరణ్ రెడ్డి, జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు దిలీప్, భాస్కర్, రమేష్, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కారులో పంచాయతీల్లో అస్తవ్యస్త పాలన



ప్రజాపక్షం/గంగాధర: కాంగ్రెస్ సర్కారులో గ్రామ పంచాయతీల్లో అస్తవ్యస్త పాలనతో ప్రజలు సతమతమవుతున్నారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ దుయ్యబట్టారు. నిధులు రాక, పాలకవర్గాలు లేక గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కుంటుపడి పాలన అస్తవ్యస్తంగా మారిందని మండిపడ్డారు. గంగాధర మండలం ముప్పిడి నర్సయ్యపల్లి గ్రామంలో శనివారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి శ్రమదానం చేశారు. అనంతరం బూరుగుపల్లిలోని బిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో పొంచి ఉన్న వ్యాధులు, నిధులు లేక భారంగా మారిన ట్రాక్టర్ల నిర్వహణ, నిలిచిపోయిన ఇంటింటి చెత్తసేకరణతో పల్లె జనం ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ప్రత్యేక అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదన్నారు. పూర్తిభారం పంచాయతీ కార్యదర్శులపైనే పడిందని, ప్రభుత్వం నుంచి రూపాయి రాకపోవడంతో కార్యదర్శులు సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని పేర్కొన్నారు. గ్రామ జనభాకు అనుగుణంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ట్రాక్టర్‌తో పాటు ట్రక్కు, ట్యాంకర్‌ను సైతం అందించడం జరిగిందని, పచ్చదనం పరిశుభ్రతకు నిలయంగా గ్రామాలను తీర్చిదిద్దేందుకు గత కెసిఆర్ ప్రభుత్వం కార్యక్రమంలో గంగాధర మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాతో శారీరక మానసిక ఉల్లాసం



ప్రజాపక్షం/చొప్పదండి: యోగాతో శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని చొప్పదండి సమీకృత వసతి గృహ వార్డెన్ సత్యానారాయణ పేర్కొన్నారు. శనివారం వసతి గృహ విధ్యార్థులకు యోగాసనాలు, ఎక్సర్సైజ్ చేయించారు. విధ్యార్థులతో కలిసి పలు ఆసనాలు వేశారు. ఈ సంధర్భంగా వార్డెన్ సత్యనారాయణ మాట్లాడుతూ యోగా అనేది శారీరక ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విధ్యార్థులు ఒత్తిడి తట్టుకోవడానికి, మానసిక ధైర్యానికి ఉపయోగపడుతుందని సైంటిఫిక్‌గా నిరూపించబడిందన్నారు. ప్రతి రోజు విధ్యార్థులకు స్టడీ అవర్స్, యోగా, ఎక్సర్సైజ్ ద్వారా విధ్యార్థులను మెరుగుపరుచుటకు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంల హాస్టల్ విధ్యార్థులు పాల్గొన్నారు.

## చెట్లు నరికారు – తొలగించడం మరిచారు

ప్రజాపక్షం/ముత్తారం/మంథని : విద్యుత్ సరఫరా కి చెట్లు అంతరాయం కలిగిస్తున్నాయని నెపంతో భారీ వృక్షాలను నరికి అలాగే వదిలేసిన విద్యుత్ శాఖ వివరాల్లోకి వెళితే మంథని పట్టణంలో మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళే దారిలో ఓ బ్యాంకు ఎదురుగా ఉన్న చెట్లు కరెంట్ వైర్లను తగిలి నిత్యం విద్యుత్ సరఫరా లో ఇబ్బంది కలుగుతుంది. దీంతో ఆ చెట్లను రెండు రోజుల క్రితం నరికి వేసిన కరెంట్ సిబ్బంది వాటిని రహదారి పైనే ఉంచారు. దీంతో వాహన దారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. మున్సిపల్ కార్యాలయానికి నిత్యం ఎంతో మంది వచ్చి వెళ్తుంటారు. దీంతో వాహనదారులకు ఇబ్బంది కలుగుతుంది. ఇప్పటికైనా సదరు అధికారులు నరికిన చెట్లను తొలగించి రహదారి వెళ్లేలా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## మంత్రి అండదండలతోనే బిఆర్ఎస్ నాయకులుపై కేసులు

ప్రజాపక్షం/ముత్తారం : మంథని నియోజకవర్గం లోని బీఆర్ఎస్ పార్టీ నాయకులపై మంత్రి శ్రీధర్ బాబు కక్ష పూర్వకంగా కేసులు పెట్టిస్తున్నాడని పెద్దపల్లి జిల్లా ముత్తారం బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇద్దరు ప్రేమికుల పెళ్లి విషయంలో రామగిరి మండల ఎస్సై, పెద్దపల్లి ఎస్ఐ లు అమ్మాయి మెడలో ఉన్న తాళిబొట్టును కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో లాగి పడేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇద్దరు మేజర్లు వివాహం చేసుకుంటే పోలీస్ లకు వచ్చే నష్టం ఏంటని ఆ విషయంలో పూదరి సత్యనారాయణ ను అరెస్టు చేయడం వెనుక మంత్రి కుట్రలో భాగమేనని ఆరోపించారు.మంత్రి శ్రీధర్ బాబు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఆరు గ్యారంటీలు 420 హామీలు ప్రకటించి వాటిని అమలు చేయకుండా ప్రజలను పక్కదారి పట్టించడానికి బీ అర్ ఎస్ నాయకుల పై అక్రమ కేసులు పెట్టిల్తున్నారని మంత్రి ఉన్నాడనే అతి ఉత్సహంతో పోలిసులు ప్రతిపక్ష నాయకులపై కేసులు బనాయిస్తున్నారని అయన పేర్కొన్నారు.గాంధీజీ కలలను కాంగ్రేస్ ప్రభుత్వం కాలురాస్తుందని అధికారంలోకి వచ్చి 18 నేలలు అయినప్పటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని దాంతో గ్రానమాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి మాజీ సీఎం కేసీఆర్,మాజీ మంత్రి కేటిఆర్ లను తిట్టడమే పనిగా పెట్టుకుని అభివృద్ధిని మరిచారని ఆరోపించారు. బీఅర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం మానుకొని ఇచ్చినా హామీలను గ్యారంటీలను అమలు చేయలేకపోతే రాబోయే రోజులలో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని మాజీ ఎంపీపీలు అత్తె చంద్రమౌళి,జక్కుల ముత్తయ్య,మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ సుదాటి రవిందర్ రావు లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# స్వర్ణకారులకు ప్రభుత్వం చేయూత అందించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్:** కార్పొరేట్ జ్యూవెలరీ దుకాణాల వల్ల ఉపాధి కోల్పోయి ఎందరో స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, స్వర్ణకారులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత ఇవ్వాలని జిల్లా స్వర్ణకార సంఘం నాయకులు కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం స్వర్ణకారుల సంఘం సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో చేతి వృత్తులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని భావించి తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులకు రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా ఇంకా అన్యాయం జరుగుతూనే ఉందని, స్వర్ణకారుల మనుగడను దెబ్బతీసే విధంగా కార్పొరేట్ తరహాలో నూతనంగా జువెల్లరీ షోరూంలు విరివిగా ఏర్పడుతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కులవత్తులనే నమ్ముకొని ఆధారపడిన స్వర్ణకార కుటుంబాలు పనులు కరువై రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. బంగారం పనులు తక్కువ అవ్వడం మూలంగా గత ఆరు నెలల కాలంలో అనేక కుటుంబాలు హాత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయని వాపోయారు.



ప్రభుత్వం వద్ద పెండింగ్ 5 మెన్ కమిటీ రిపోర్టులను యధాతందగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు రాష్ట్రంలో ఉన్న విధంగా మన రాష్ట్రంలో కూడా వెంటనే స్వర్ణకార వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలేని, జీఓ 272 ప్రతిష్టంగా అమలు చేసి అందులో గల లోపాలను సవరించి స్వర్ణకారులపై జరుగుచున్న పోలీస్ వేధింపులను అరికట్టాలని కోరారు. సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్వర్ణకారులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రాజు, ముఖ్య సలహాదారు కందుకూరి పెద్దన్న ప్రకాష్ రావు, కోశాధికారి కనపర్తి భాస్కర చారి, నాయకులుకొండపర్తి నరహరి, కట్ట నగేష్ కుమార్, కట్ట. శ్రీధరా చారి, బొజ్జం పురుషోత్తం, పూసాల చంద్రశేఖర్, పూసాల బాలాజీ,సిరికొండ నాగన్న, దేవరకొండ నాగేష్, మోదపురం విజయ్, ఉప్పల రామ్మూర్తి, బొజ్జం రవీందర్ చారి,తదితులు పాల్గొన్నారు. అనంతరం విశ్వ బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక పోస్టర్లు విడుదల చేశారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో మరో మోసం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో రాష్ట్రంలోని బీసీలను మరోసారి మోసం చేయడానికి మరో కొత్త నాటకానికి తెరలేపిందని బిఆర్ఎస్ వి మండల అధ్యక్షులు ఆవారి చందు అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షుడు అవారి చందు మాట్లాడుతూ బీసీ లకు 42% రిజర్వేషన్ పేరుతో మరో మోసానికి ప్రభుత్వం తెరలేపారని విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు పంచాయతీరాజ్ చట్టం 2018 కి సవరణ చేస్తూ ఆర్డినెన్స్ తీసుకురావాలని క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం అందరిని ఆశ్చర్య పరుస్తున్నది.నిజానికి సొంతంగా ఆర్డినెన్సు ఇచ్చిన ఒక్క రాష్ట్రం లో కూడా రిజర్వేషన్ లు అమలు కాలేదని అన్నారు.చట్టబద్దత లేని ఆర్డినెన్సు కోర్టు లో నిలబడదు అని తెలిసి ముందుకు సాగి ఇస్తున్నాం అని ప్రచారం చేసుకొని ఎవరో కోర్టు కి పోతే ప్రతిపక్షాల మీద నెట్టాలి అనే దుర్బుద్ధి తో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుంది అని అన్నారు.స్థానిక ఎన్నికల నుండి తప్పించుకునేందుకే ఈ తరహా మోసాలు చేస్తున్నారని అన్నారు. చివరికి ప్రభుత్వమే ఎవరితో ఒక్కరితో కోర్టు లో కేసు వేసి ఎన్నికల నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని జోస్యం చెప్పారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ లు ఇవ్వకుంటే బీసీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బోల్లం రమేష్,టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బలభక్తుల కిషన్,యూత్ అధ్యక్షుడు చెవుల రవీందర్, ఉపాధ్యక్షులు కూన రాజేందర్, మాటేటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శ

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లోత్తునూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుట్టపాక సత్తయ్య తల్లి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.వారి వెంట బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ ,మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య ,వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,కాంపల్లి హన్మాండ్లు, నేరెళ్ల గంగారెడ్డి,అలిశెట్టి రవీందర్,బోయబోతు గంగాధర్ ,పాదం రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు శనివారం నిర్వహించారు. ఈ మేరకు మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన విధ్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులలో మార్పులు సంభవించాయని శుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ ఎల్.స్వాతి ఆసుపత్రి సూపర్వైజర్ జి.శ్రీదేవి, ఏఎన్ఎం నల్లల పుష్పలత, నారాయణరెడ్డి, ఆశా వర్కర్లు పద్మ, స్వరూప, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ మర్యాద నేర్చుకుని రాజకీయాలు చేయాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్:** పదేళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా అడ్డగోలుగా దోచుకుని అధికారం చేజారగానే ఓర్వలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ పార్టీ నాయకులపై మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యేసంజయ్ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులపై నిందలు మోపుతూ మతిభ్రమించి మాట్లాడుతున్నారని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నర్సింగరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ మైక్ పట్టుకోగానే ఊగిపోతూ మతిభ్రమించి ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని, ఆయన సైకలాజికల్గా ఇబ్బంది పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే సంజయ్కు మర్యాద అంటే తెలియదు అన్నట్లుగా ప్రవర్తిస్తూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ముందుగా మర్యాద తెలుసుకుని రాజకీయాలు చేయాలని హితవు పలికారు. డబ్బులకు అమ్ముడు బోయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ను తీసుకొచ్చి ప్రభుత్వంపై ఆరోపణలు చేయించడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పలత నర్సయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సురేష్, మండల అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, భూపెల్లి దేవయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో గోరింటాకు సంబరాలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేతులకు గోరింటాకు పెట్టుకుని విద్యార్థినిలు,ఉపాధ్యాయురాలు సందడి చేశారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆషాడ మాసం వచ్చిందంటే చాలు గోరింటాకు పెట్టుకొని తీరమంటూ పెద్దలు కోరుతూ ఉంటారు.మహిళలు ఆషాడ మాసంలో మిగతా రోజుల్లో పెట్టుకున్నా పెట్టుకోకపోయినా , ఆషాడంలో ప్రతి ఆడపిల్ల తన చేతులు,కాళ్ళకి అందంగా గోరింటాకు పెట్టుకుని మురిసి పోతుంటారని మన వాతావరణం ప్రకారం ఆషాడంలో వర్షాలు పడుతుంటాయి.దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడి పోతుంది.వాతావరణం లో అకస్మాత్తుగా వచ్చే ఈ మార్పు వల్ల శరీరంలో కఫసంబంధమైన దోషాలు ఏర్పడతాయి.గోరింటాకు కి ఒంట్లోని వేడిని తగ్గించే గుణం ఉంది.గోరింటాకు లో ఉండే ఔషధ గుణాలు రోగ నిరోధక శక్తిని పెంచడానికి సహాయ పడతాయి.అలా బయట వాతావరణానికి అనుగుణంగా మన శరీరాన్ని కూడా చల్లబరచి దోషాల బారిన పడకుండా చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళ ఉపాధ్యాయులు సత్య, విజయ, స్రవంతి విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబురాలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తల్లి బిడ్డల ఆరోగ్యం మన అందరి బాధ్యత అని పెద్ద పెల్లి డిఆర్డిఓ కాలినందిని అన్నారు. శనివారం రోజున ఇందిరా మహిళా శక్తి సంబురాలల్లో భాగంగా పెద్దపల్లి మండలం లోని పెద్దకల్వల గ్రామంలోనీ అంగన్వాడీ సెంటర్ ను విజిట్ చేసి అంగన్వాడీ సెంటర్ ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రతల గురించి సభ్యులందరు హెల్త్ ఇన్సూరెన్స్ చేపించుకోవాలని, ఎవరికైనా ఏదైనా ఆరోగ్య సమస్య లు వస్తే హెల్త్ ఇన్సూరెన్స్ వాళ్ళు అందే ప్రయోజనాల వివరించారు. ప్రభుత్వం ద్వారా అంగన్వాడీ సెంటర్లు అందించే పౌష్టికహర మరియు ఆరోగ్య సేవలను సభ్యులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఏపీయం అంగన్వాడీ టీచర్స్ మరియు సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

## డైలీ డైట్ ప్రోగ్రాంను పరిశీలించిన డిఆర్డిఓ

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో డైలీ డైట్ ప్రోగ్రామ్ ను పెద్దపల్లి డి ఆర్ డి ఓ కాళిందిని పరిశీలించారు. హాస్పిటల్లో అడ్మిట్ అయిన పేషెంట్లకు,గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఇవ్వాలని నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఎం ఓ డాక్టర్ మహేందర్, ఏపీఎం శ్రీనివాస్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే దాసరిని మర్యాదపూర్వకంగా కలిసిన చీగిరి సతీష్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ని వాటి గురించి పెద్దపల్లి జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షుడు చిగిరి సతీష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జులై 8 న రవీంద్ర భారతి లో జరిగినటువంటి రెడ్డి జాగృతి ఆత్మీయ సన్మానం మహోత్సవం కార్యక్రమం కు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరు కాలేకపోవడం వలన శనివారం సతీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కార్యాలయంలో ఎమ్మెల్యేలను కలిసి శాలువతో ఘనంగా సన్మానించి , షిల్డ్ బహుకరించారు. రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సతీష్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

## సేవా కార్యక్రమాలు చేయడంలో తనకు తానే సాటి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సేవా కార్యక్రమాలు చేయడంలో తనకు తానే సాటి అని మరోసారి నిరూపించుకున్నారు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పురం రమణ.సుల్తానాబాద్ పట్టణంలో కొంత మతి స్థిమితం లేకుండా తిండి తిప్పలు మరిచి సంచరించే ఒక వేద బ్రాహ్మణునికి బీఆర్ఎస్ నాయకులు పురం రమణ తినుబండారాలతో పాటు కొన్ని నిత్యవసర సరుకులను అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. నిరంతరం తనకు తోచిన విధంగా ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేస్తూ తన మంచి మనసును చాటుతుంటారు. వేద బ్రాహ్మణుడికి తినుబండారాలు తో పాటు సరుకులు ఇప్పించిన రమణను పలువురు అభినందించారు.

## ఘనంగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చిరుమిల్ల రాకేష్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని బి.ఆర్.ఎస్ యూత్ నాయకులు గాజుల అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణ కేంద్రం లోని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెంటచరణ్,రవిచందర్,కిరణ్,నవీన్,శీను,వేణు,ప్రశాంత్,మణి యువకులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎం సహాయనిధి చెక్కును పంపిణీ

### మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి.

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా మండలంలోని పాంగ్రి గ్రామానికిప చెందిన బాగ్దే సత్యశీల అనే లబ్ధిదారులకి సుమారు 41 వేల రూపాయల సీఎం సహాయ నిధిని అందించడం జరిగింది.చెక్కు మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూపల్లి కృష్ణారావు ముధోల్ మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు సూర్యకాంత్ రెడ్డి,బామిని రాజన్న,ఉత్తమ్ బాలేరావు,మాజీ ఆత్మ చైర్మన్ పోత రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకాష్,సాహెబ్ రావు,కరెండే సాయిప్రసాద్,దేవుజీ,శ్యామ్ దాస్,నాగేష్,నాగేంధర్,విఠల్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ పేదలకు ఓ వరం

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదేశానుసారం చేపూర్ గ్రామంలో శనివారం ముగ్గురు లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బిజెవైఎం మండల అధ్యక్షుడు సతీష్ (బబ్లు) డాక్టర్ సత్యనారాయణ చేతుల మీదుగా స్తానిక గ్రామ పంచాయతీ ఆవరణలో అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతు అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్తిక సాయం అందించడం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి, మహేశ్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం



ప్రజాపక్షం/ మాక్లూర్ : ఆలూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కెర విజయ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి సిఎం రేవంత్రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి చిత్రపటాలకు పాలాబిషేకం చేశామన్నారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ఆలూర్‌లో 511 మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారని, వీటిలో 234 ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తయిందని 46 మందికి తొలి విడతగా లక్ష చొప్పున నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై చర్యలు చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం జరగడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజాసంక్షేమ పథకాలను సామాన్య ప్రజల వరకు చేరవేసేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా ఉండాలని, గ్రామాల్లో పార్టీ జెండాలు ఎగరాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు రేషన్ కార్డుల ప్రక్రియ కూడా న్యాయబద్ధంగా, పారదర్శకంగా జరుగుతుందన్నారు. దీనికి సహకరిస్తున్న ఇన్‌చార్జి వినయ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ డేగ పోశెట్టి, వైస్ మల్లారెడ్డి, నవనీత్, ఉదయ్, సంజీవ్, గంగారెడ్డి, శ్రీనివాస్, సాయి, శశి, వినోద్, భరత్, మహేష్, మాజీ సర్పంచ్ చిన్నయ్య పాల్గొన్నారు.

## శ్రీభాషిత పాఠశాలలో కార్యశాల ప్రత్యేక శిక్షణ తరగతులు




**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మునిసిపల్ కేంద్రంలోని శ్రీ భాషిత పాఠశాలలో ముప్పై రోజులలో తెలుగు అనర్గళంగా చదవడం రాయడంపై ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మూడవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు నాలుగు రోజులపాటు ఈ శిక్షణను ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ శిబిరం ప్రముఖ చదువుల డాక్టర్ సంగ రాజు భాస్కర్ రాజుచే శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ శిక్షణలో భాగంగా విద్యార్తులకు తెలుగు అక్షరాల పరిచయం నుండి ప్రారంభించి, పదాల నిర్మాణం, వాక్యాల నిర్మాణం, పఠన నైపుణ్యం మంచి చేతి వ్రాత వంటి అంశాలపై దశల వారీగా వివరణ ఇస్తు విద్యార్థుల చేత పలికించడం రాయించడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ తెలుగు బాషను ప్రాముఖ్యంగా తీసుకొని పిల్లలకు పఠన, లేఖన నైపుణ్యాలు నేర్పించడం ద్వారా వారి భవిష్యత్తులో భాష పట్ల గౌరవం పెరిగేలా చేయాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంతేగాకుండా విద్యార్థులకు తెలుగు సబ్జెక్టు అంటే భయం కలుగుతుంది ఆ భయాన్ని పోగొట్టడానికి విద్యార్థుల కోసం ముప్పై రోజులలో తెలుగులో అనర్గళంగా చదవడం రాయడంపై ప్రత్యేక కార్యశాలను ఏర్పాటు చేశామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి..

### బైంసా డాక్టర్ అసోసియేషన్



**ప్రజాపక్షం/బైంసా :** కుబీర్ మండలంలోని పార్డి బి గ్రామంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ జెడ్పిటిసి వాంకరే రేఖ మోహన్ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా బైంసా డాక్టర్ అసోసియేషన్ వారు నిర్వహించే ఈ కార్యక్రమంలో అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.కావున చిన్న పిల్లల డాక్టర్లు క్యాన్సర్,మహిళల వైద్యులు,బొక్కల డాక్టర్లు(మొకళ్ళ నొప్పులు) హొమియోపతి డాక్టర్లు వివిధ వ్యాధులకు సంబందించిన డాక్టర్లు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో వారి సేవలను అందిస్తున్నారు.కావున పార్డి బి గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వాంకరే రేఖ మోహన్ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ రాజరాజేశ్వర ఆలయ కమిటీ సభ్యులు బీజ్జం సంతోష్,బిజెపి యువ నాయకుడు,మడి ప్రవీణ్,బిజెపి సీనియర్ నాయకుడు శివలింగం,బిజెపి సీనియర్ నాయకులు శ్రీకాంత్,గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నిర్మల్ మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ సిపిఐ డిమాండ్..

### జిల్లా కేంద్రానికి కొత్త శోభ,ప్రజలకు స్వచ్ఛమైన జీవనం..

### సిపిఐ పట్టణ కార్యదర్శి భూక్య రమేష్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణపై జిల్లా కలెక్టర్ పట్టించుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి భూక్య రమేష్ అన్నారు.నిర్మల్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ వ్యర్థాలు,చెత్తాచెదారం,పూడికతో కలుషితమై ప్రజారోగ్యానికి హానికరంగా మారిన ట్యాంక్ బండ్‌ను పర్యాటక కేంద్రంగా మార్చి,జిల్లా కేంద్రానికి కొత్త శోభను తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లు కేవలం సుందరీకరణకే పరిమితం కాకుండా,ప్రజారోగ్యం,పర్యావరణ పరిరక్షణ,పట్టణ అభివృద్ధి వంటి విస్తృత అంశాలను స్పృశిస్తున్నాయి.నిర్మల్ పట్టణం నడిబొడ్డున ఉన్న మినీ ట్యాంక్ బండ్ ఒకప్పుడు పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తాగునీటి వనరుగా ఉండేది.కానీ కాలక్రమేణా,సరైన నిర్వహణ లేకపోవడం,పట్టణీకరణ ప్రభావంతో ఇది తన సౌందర్యాన్ని కోల్పోవడమే కాకుండా,కాలుష్య కాసారంగా మారింది.ప్రస్తుతం ఈ ట్యాంక్ బండ్ హాస్పిటల్ వ్యర్థాలకు పట్టణ,చెత్తకు నిలయంగా మారింది. పిచ్చి మొక్కలు,పూడికతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతోంది దీని చుట్టూ నివసిసున్న ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు.స్వచ్ఛమైన గాలి,ఆహ్లాదకరమైన వాతావరణం కరువై,నిత్యం దుర్గంధం, దోమల బెడదతో సతమతమవుతున్నారు.ఇది పట్టణానికి అలంకారంగా ఉండాల్సింది పోయి.సమస్యల నిలయంగా మారింది.కేవలం ఉపరితల సమస్యల పరిష్కారానికి కాకుండా,ట్యాంక్ బండ్ సమగ్ర పునరుద్ధరణకు,పట్టణ దీర్ఘకాలిక అభివృద్ధికి దోహదపడేలా ఉన్నాయి.ఆసుపత్రుల నుండి వచ్చే బయోమెడికల్ వ్యర్థాలు ట్యాంక్ బండ్లోకి చేరడం పర్యావరణానికే కాకుండా,ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదకరకం.అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి,ఈ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి,పారవేయడానికి తక్షణమే సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ట్యాంక్ బండ్లోని పూడికను పూర్తిగా తొలగించడం అనేది నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి,నీటి నాణ్యతను మెరుగుపరచడానికి బాధ్యత వహించి దీనికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలని,కేంద్రంలో పర్యాటక ఆకర్షణలను పెంపొందించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని,మినీ ట్యాంక్ బండ్ ను సుందరీకరించి,సరైన మౌలిక సదుపాయాలు కల్పిస్తే అది ఒక గొప్ప పర్యాటక కేంద్రంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.నిర్మల్ పట్టణ ప్రజల ఆరోగ్యానికి,పట్టణ సౌందర్యానికి అత్యంత ముఖ్యమైన ఈ మినీ ట్యాంక్ బండ్‌ను ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా భావించి చేపట్టాలి.దీనికి అవసరమైన నిధులను కేటాయించి,కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అన్నారు.





## చండీయాగానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ప్రజాపక్షం/బైంసా :** లోక కళ్యాణార్థం కోసం ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14,15,16 చేపట్టే పంచకుండాత్మక చండి కుబేర పశుపాతయాగానికి రావాలని వేద పండితులు ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ ను ఆహ్వానించారు.యాగం మూడు రోజులపాటు జరుగుతుందన్నారు.ఆహ్వానించిన వారిలో సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు మంతయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షుడు గిరీష్ మహారాజ్,ముధోల్ బైంసా మండలాల అధ్యక్షులు గంగాధర్,దత్తాత్రి,పూజారులు అజయ్ పాఠక్,ఋషికేష్ ఉన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయానికి నిధులు మంజూరు చేయండి..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని గాజులపేటలో ఉన్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయనికి నిధులు మంజూరు చూయాలపి దేవదాయ శాఖ మంతికన కొండ సురేఖకు వినతి పత్రం అందజేసిన నిర్మల్ గాజులపేట ఆలయ కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి గాజులపేటలో రేణుక ఎల్లమ్మ ఆలయం ఉంటుందని నిధుల మంజూరు చేసి ఆలయ నిర్మాణానికి కృషి చేయాలని వారు అన్నారు.గతంలో నిధులు మంజూరు చేసినప్పటికీ అప్రూవల్ కాకపోవడంతో నిలిచిపోయాయని ఇప్పుడు మళ్లీ మంజూరు చేయాలని మంత్రిని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఆలయ కమిటీ చైర్మన్ ఎడ్ల నాగరాజ్,కమిటీ సభ్యులు దార్ల రాజేశ్వర్,కిసాన్ సింగ్,శీలం కిసాన్,రమేష్,తోకల సంతోష్,మామిడి వెంకటేష్,రమేష్,రాజశేఖర్,పోశెట్టి తదితరులున్నారు.

## ఆర్మూర్, పెర్కిట్ బస్టాండ్‌లలో పోలీసుల తనిఖీలు

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ఆర్మూర్ పట్టణంలో నిషేదిత మాదక ద్రవ్యాలపై ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని పాత బస్టాండ్, కొత్త బస్టాండ్‌లో ప్రయాణికుల బ్యాగులను, హోటల్స్, పాన్ షాపులతో పాటు పలు దుకాణాల్లో నిషేదిత మత్తు పదార్థాల, ఇతర చట్ట విరుద్ధ వస్తువులను గుర్తించేందుకు శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్స్ ద్వారా తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల బ్యాగులను తనిఖీ చేశారు. ఎస్ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని 15 న ధర్నా

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్, ప్రయివేటు ఆసుపత్రులలో అనుమతించాలన్న డిమాండ్ల సాధన కొరకు ఈనెల 15న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ధర్నా విజయవంతం చేయాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె. రామ్మోహన్ రావు అన్నారు. శనివారం పెన్షన్స్ సంక్షేమ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఆల్ పెన్సనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా నిజామాబాద్‌లో జులై 15న పాత కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవిఎల్ నారాయణ, ప్రధాన కార్యదర్శి ఎస్.మదన్ మోహన్, నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు శిర్ప హనుమాండ్లు, డివిజన్ అధ్యక్షులు కృష్ణారావు, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు బాబా గౌడ్, జిల్లా నాయకులు హమీదుద్దీన్, లావు వీరయ్య, నరేందర్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



# మైసమ్మతల్లి ఆలయానికి కమాన్ ఏర్పాటు

**ప్రజాపక్షం / మందమర్రి :** మండలంలోని బొక్కల గుట్ట వద్ద ఉన్న మైసమ్మ తల్లి ఆలయానికి సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో కమాన్‌ను ఏర్పాటు చేసినట్లు ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో జాతీయ రహదారి వెంబడి ఈ ప్రాంతంలో తరచు ప్రమాదాలు జరిగి అనేక ప్రాణ నష్టాలు సంభవించేవని గుర్తు చేశారు. అయితే, 2004లో అమ్మవారి ఆలయాన్ని ఏర్పాటు చేసిన తర్వాత ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. అప్పటి నుండి ప్రతి ఆషాఢ మాసంలో అమ్మవారి జాతరను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నేడు మహా జాతర జరగనున్న సందర్భంగా శనివారం బ్రాహ్మణుల వేదమంత్రాల మధ్య అమ్మవారి ఆలయం ముందు కమాన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. సింగరేణి ఏరియా, పరిసర ప్రాంతాల ప్రజలు అష్టైశ్వర్యాలతో ఉండాలని, అందరి కోసం వెలసిన అమ్మవారి గుడికి కమాన్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌కు ఘన సన్మానం



**ప్రజా పక్షం /కాగజ్ నగర్ :** మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజేందర్‌ను ఘనంగా సన్మానించినట్లు చైతన్య వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండి. కాయ్యుమ్ తెలిపారు. శనివారం కాగజ్ నగర్ పట్టణంలో చైతన్య వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కమీషనర్ రాజేందర్‌కు శాలువా కప్పి, స్వీట్లు పంచి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కాయ్యుమ్ మాట్లాడుతూ, మా మిత్రుడు మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇది మా కోసం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్, విహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు జల్లంపల్లి శ్రీనివాస్ మాదిగ, సప్తగిరి, గుల్జర్, ఎన్నం రవీందర్, నాజిరాబాను, తిరుపతమ్మ, పి. సత్తయ్య, కె. సతీష్, బి. బాపు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## కాగజ్‌నగర్ ఎంపిడిఒ కోట ప్రసాద్



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** సిర్పూర్ పేపర్ మిల్లు వారి సౌజన్యంతో స్పర్ష్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని, ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కాగజ్‌నగర్ ఎంపిడిఒ కోట ప్రసాద్ అన్నారు. శనివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిర్పూర్ పేపర్ మిల్లు, స్పర్ష స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని, అవసరమైన వైద్య సేవలు, పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని అన్నారు. ఈ శిబిరంలో గ్రామంలోని 166 మందికి ఎస్‌పిఎం వైద్యులు డాక్టర్ శశిధర్ రెడ్డి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ క్యాక్రమంలో సిఎస్ ఆర్ మేనేజర్ రేవతి, సిఎస్‌ఆర్ ఫీల్ ఆఫీసర్ సుశీల, శివ, వైద్య సిబ్బంది సిస్టర్ శ్రీవాణి, రేఖ, తన్నీరు విజయ్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నేరేళ్ల రాజేశ్వర్, మాజీ సర్పంచ్ నగునూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్యా స్పందించరేం...

## బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి రాజా రమేష్



**ప్రజాపక్షం/ చెన్నూరు :** ట్రాక్టర్ యజమానులు, డ్రైవరన్నలు చేస్తున్న న్యాయమైన పోరాటంపై మంత్రి స్పందించాలని బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి రాజా రమేష్ అన్నారు. శనివారం చెన్నూరు పట్టణ కేంద్రంలో ట్రాక్టర్ యూనియన్ నాయకులు చేస్తున్న సమ్మెకు పూర్తి స్థాయి మద్దతు ఇస్తున్నట్లు నాయకులతో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక క్వారీల్లో లారీల ద్వారా మా ప్రాంత ఇసుకను హైదరాబాద్‌కు తరలిస్తున్న అక్రమార్కులకు కొమ్ము రాయడం మాని చెన్నూరు ప్రజలకు సక్రమంగా ఇసుకను అందించేలా చెన్నూరు ట్రాక్టర్ యూనియన్ నాయకుల సంక్షేమం కోసం గోదావరి నదిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు వారి ఉపాధి కోసం మాత్రమే చేస్తున్నప్పటికి, గోదావరి నదిలో క్వారీ ఏర్పాటు చేస్తే ప్రజలకు నాణ్యమైన ఇసుక కూడా అందుబాటులోకి వస్తుందని, వారం రోజులుగా వీరు చేస్తున్న సమ్మెపై మంత్రి స్పందించకపోవడం హాస్యాస్పదంఅని, ఓ మైనింగ్ శాఖా మంత్రి అయిన గడ్డం వివేక్ వెంకటస్వామి గోదావరిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేయలేని పక్షాన తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని రాజా రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాలా శ్రీనివాస్ రావు, సాధనబోయిన కృష్ణ, మోతె తిరుపతి, ఎండి నవాజోద్దీన్, అయిత నరేష్ రెడ్డి, కొప్పుల రవీందర్, ఎండి నయాబ్, భోగే భారతి, తదితరులు పాల్గొన్నారు.

# భారీ బ్లాక్ మెయిలింగ్ దందా గుట్టు రట్టు..



**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలం పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా మహారాష్ట్ర నుండి తెలంగాణ రాష్ట్రాల మీదుగా జాతీయ రహదారి 44 గుండా ప్రయాణించే అక్రమంగా పశువుల వాహనాల వద్ద బ్లాక్ మెయింలింగ్ కి పాల్పడుతూ లక్షల రూపాయల వసూలు దందాలకు తెరలేపిన రౌడీ మూటను జిల్లా పోలీసులు గుట్టు రట్టు చేశారు.పూర్తి వివరాల్లోకి వెళితే జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ఆదేశాల మేరకు ఇచ్చోడ సిఐ బండారి రాజు,ఆధ్వర్యంలో ఈ మూటను పట్టుకోవడం జరిగిందని శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ మూటలో కీలకంగా పనిచేసిన మహారాష్ట్ర యావత్మల్ జిల్లా కానిస్టేబుల్ సందీప్,అనే వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తూ ఆదిలాబాద్ జిల్లాకు చెందిన రోహిత్ షిండే,అనే రౌడీషీటర్ తో జిల్లాలో ఈ దందాకు పూరి కొలపడం జరిగిందని అన్నారు.ఈ దందాలో 11 మంది నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు.నేరడిగొండ మండలంకు చెందిన చేతన్‌కుమార్,అన్వేష్,ఆదిలాబాద్ పట్టణనికి చెందిన మజార్,ఆనంద్ లను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని తెలిపారు.మిగతా నిందితులను త్వరలోనే పట్టుకుంటామని,ఇటువంటి దందాలకు పాల్పడే మూటలు ఎక్కడైనా ఉంటే ప్రజలు నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కేసుకు సంబంధించి చక్యంగా పనిచేసిన సీఐ,ఎస్సై ఇమ్రాన్ ఖాన్,పోలీస్ సిబ్బందిని,ఎస్పీ అభినందించారు.

# బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్



**ప్రజా పక్షం / కాగజ్ నగర్ :** ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే నిర్వహించాలని పిఆర్‌టియుటి ఎస్ జిల్లా నేతలు డిమాండ్ చేశారు. కాగజ్ నగర్ పట్టణంలోని విద్యాదరి పాఠశాలలో శనివారం పిఆర్‌టియు టిఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలి అని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, 317 జిఒ బాధితులను సొంత జిల్లాలకు బదిలీ చేయాలని, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఐటిడిఎ పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్‌టిలను క్రమబద్ధీకరించాలని, పాఠశాలల్లో పని చేస్తున్న స్వచ్ఛ కార్మికులకు వేతనాలు చెల్లించాలని, మధ్యాహ్న భోజన బిల్లులు ప్రతినెల చెల్లించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏటుకూరి శ్రీనివాసరావు, సునార్కర్ అనిల్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఉప్పుల నరసింహచారి, జిల్లా ఇంచార్జి విద్యాశాఖ అధికారి మిరియాల ఉదయభాబు, డిసిబి కార్యదర్శి మడవి హనుమంతు, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్, తంగడపల్లి రాకేష్, ఇందారపు ప్రకాష్, ముంజంపల్లి పల్లి రమేష్, కళా రమేష్, శ్రావణ్ కుమార్, రేగళ్ళ వెంకటేశ్వర్లు, బాలు నాయక్ బాబురావు, సాంబశివరావు, ప్రవీణ్ కుమార్, దోంగ్రి సంతోష్, బైరి వరలక్ష్మి , అనురాధ భాయ్, సుజాత, ధనలక్ష్మి , శ్రీలత, సంధ్యారాణి తదితర మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జ్యువెలరీ షాపులో చోరి

## 9 తులాల బంగారం అపహరణ




**ప్రజాపక్షం/ కెరమెరి :** కెమెరి గ్రామంలోని ఓ జ్యువెలరీ షాపులో శుక్రవారం చోరీ జరిగింది. గుర్తు తెలియని దొంగలు సుమారు 9 గ్రాముల బంగారాన్ని అపహరించినట్లు దీని విలువ సుమారు రూ. 90 వేలు ఉంటుందని సిఐ సత్యనారాయణ తెలిపారు. బాధిత యజమాని ముండెవర్ శ్రీకాంత్ షాపు నుంచి బంగారం చోరికి గురైనట్లు ఫిర్యాదు చేయగా ఘటన స్తలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. సీఐ వెంట ఎస్ఐ మధుకర్ ఉన్నారు.

# పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయండి

## -ప్రిన్సిపాల్ రమ కల్యాణి

**ప్రజాపక్షం / లక్షెట్టిపేట :** తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో పాఠశాలకు సహకరించాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రమ కల్యాణి కోరారు. శనివారం పాఠశాలలో నూతన పేరెంట్స్ కమిటీని ఎన్నుకున్న సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. నూతన కమిటీలో సాతరాజి శ్రీనివాస్ అధ్యక్షుడిగా, ఎ. సరిత ఉపాధ్యక్షురాలిగా, ఎల్. తిరుపతి ప్రధాన కార్యదర్శిగా, ఎ. మురళి సహాయ కార్యదర్శిగా, ఒరగంటి సత్యనారాయణ కోశాధికారిగా ఎన్నికయ్యారు. సలహాదారులుగా లింగయ్య, తిరుపతి, పోచమల్లు, చంద్రయ్య, గీత, జ్ఞానేశ్వరి, అఖిల, రాజమణి, కల్యాణి, నరేష్లు ఎన్నికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గతంలో ఉన్న పేరెంట్స్ కమిటీ చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులోనూ తల్లిదండ్రులు తమ పిల్లల బౌద్ధిక వికాసానికి సహకరించి, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుడిపేట ఎంజెపి గురుకులంలో స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు




**ప్రజాపక్షం / హాజీపూర్ :** గుడిపేట మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకులంలో శనివారం స్కూల్ కౌన్సిల్ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకొని స్కూల్ పీపుల్ లీడర్ (ఎస్‌పిఎల్), డిప్యూటీ స్కూల్ పీపుల్ లీడర్ (డిఎస్‌పిఎల్), స్పోర్ట్స్ లీడర్లను ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా ఎంజెపి గురుకులాల ఆర్‌సిఓ శేర్ శ్రీధర్ పర్యవేక్షణలో, పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా ఓటు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోనాల జాతర ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్, కమిటీ అధ్యక్షులు

**ప్రజా పక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలోని సర్ సిల్క్ మహంకాళి బోనాల జాతర ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ ఎల్పుల రాజేందర్ పరిశీలించారు. శనివారం లారీ చౌరస్తా, సర్ సిల్క్ కాలనీ మహంకాళి ఆలయం పరిసరాల్లో కమిటీ అధ్యక్షుడు తుమ్మ రమేష్, బిజెపి నాయకుడు సిందం శ్రీనివాస్‌తో కలిసి కమిషనర్ తిరిగి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, శనివారం రాత్రి, ఆదివారం బోనాల జాతర సందర్భంగా లారీ చౌరస్తా, ఆలయం పరిసరాల్లో శానిటేషన్ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ సిబ్బందితో నిర్వహించుతున్నాం అని తెలిపారు. బోనాల జాతరకు ఆదివారం భారీగా భక్తులు హాజరవుతారని, అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కమిటీ అధ్యక్షుడు తుమ్మ రమేష్ పేర్కొన్నారుపేర్కొన్నారు.

## సిఎం రీలిఫ్ ఫండ్ నిరుపేదలకు భరోసా లాంటిది



**ప్రజాపక్షం /హత్నూర:**కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హత్నూర మండలానికి చెందిన లబ్ధిదారులకు సిఎం రీలీప్ ఫండ్ చెక్కులను మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు అంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజవర్గ ఇన్చార్జీ అవుల రాజీ రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మేన్ సుహాసీని రెడ్డిలు పంపిణి చేసారు. ఈ సందర్బంగా అంజనేయులు గౌడ్ మాట్లాడుతూ సీఎం రిలీప్ ఫండ్ నిరుపేదలకు భరోసా లాంటిదని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు కృష్ణ, హాకీమ్, విఠల్ రెడ్డి, ప్రభు రెడ్డి, సందీప్ కోలం ల వెంకటేష్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతసాగర్‌లో వైభవంగా బోనాలు



**ప్రజాపక్షం /కొండాపూర్:** మండల పరిధిలోని అనంతసాగర్ లో దుర్గమ్మ జాతర మహోత్సవం వైభవంగా సాగుతోంది. శనివారం ఆషాడ మాస ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని పోచమ్మ దుర్గమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, దేవాలయాలకు మహిళలు బోనాలతో శివసత్తుల ఊరేగింపులతో తరలి వెళ్లే నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. పద్మశాలీయులు భోనాలతో తరలి వెళ్లి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గ్రామస్థులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో తీవ్ర విషాదం

విద్యుత్ షాక్‌తో తండ్రి కొడుకులు మృతి




**ప్రజాపక్షం /కొండాపూర్:**కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చాకలి మాణయ్య కొడుకు వెంకటేశం తమ వ్యవసాయ బోరు పైపులు ఇంటిపైన పెడుతుండగా వారి ఇంటి ముందు నుండి వెళ్తున్న విద్యుత్ లైన్ వైర్లు ప్రమాదవశాత్తు పైపులు తగలి చాకలి మాణయ్య (45) ఆయన కుమారుడు వెంకటేశం (22) మృతి చెందారు. ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తండ్రి కొడుకుల మృతి పట్ల గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. గ్రామస్థులు ,యువకులు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ శోకాప్త హృదాయాలతో అంతక్రియల్లో పాల్గొని మృతి చెందిన తండ్రి కొడుకులకు నివాళులు ఆర్పించారు.

## ఆలయాల వద్ద అన్నదానం సంతృప్తినిస్తుంది

పట్లోరి ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ పట్లోరి బాలకిషన్ రావు



**ప్రజాపక్షం/కౌడిపల్లి:**దైవ సన్నిధాలు, ఆలయాల వద్ద అన్న ప్రసాధన వితరణ చేస్తే సంతోషంతో పాటు మనసు ప్రశాంతత నెలకొంటుందని పట్లోరి ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ పట్లోరి బాలకిషన్ రావు అన్నారు. మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, కీర్తిశేషులు పట్లోరి అమృత భాయ్ జ్ఞాపకార్థం పట్లోరి ట్రస్ట్ ఫౌండేషన్ బాలకిషన్ రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద బండారి వెంకటేశం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు గణేష్ శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాటల పల్లకి 12 గంటలు పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నిజాంపేట్:**తెలంగాణ ఉమ్మడి మెదక్ జిల్లా కళాకారులూ టిఎన్‌జిఒభవన్ లో 13 వ తేదీన నిర్వహించే పాటల పల్లకి 12 గంటలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు. నిజాంపేట మండలానికి సం౦బదించిన మెదక్ జిల్లా తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం లో సాంస్కృతిక సారథి లో 550 ఉద్యోగాలు ఇచ్చారు. అందులో 200 మందికి పైగా ఆట పాట రాని కళాకారులకు అసలు ఉద్యమానికి సంబంధం లేని వారికీ ఉద్యోగాలు ఇచ్చారు. రసమయి కి తెలిసిన వారికీ ఉద్యోగాలు ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం సాంస్కృతిక సారథి నీ ప్రక్షాళన చేయాలనీ కోరుతూ అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్స్ ముందు మెనిపెస్టోలో ఉద్యమ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా అని మాట ఇవ్వడం జరిగింది. అందుకు ఇప్పుడు సాంస్కృతిక సారధిలో అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి పాటల పల్లకి ద్వారా విన్నవించడానికి ఈ పాటల పల్లకి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా అర్హులైన ఉద్యమ కళాకారులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పాటల పల్లకి కార్యక్రమాన్ని జిల్లాలున్న ప్రతి ఒక్క కళాకారులు నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, నిజాంపేట పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు, సత్యనారాయణ రెడ్డి, పంజా మహేందర్, నసీరుద్దీన్ , వై వెంకటేశం, గరుగుల శ్రీనివాస్, దేవేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి..

ఎస్ఐ సౌజన్య



**ప్రజాపక్షం/బెజ్జంకి:**సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్ఐ బి.సౌజన్య అన్నారు.శనివారం మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో గ్రామస్తులకు సైబర్ నేరాల వలన జరుగుతున్న మోసాలపై అవగాహన కల్పించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని మద్యం సేవించి వాహనాలను నడపరాదని,డ్రైవింగ్ లైసెన్సుతో పాటు సంబంధిత ధృవ పత్రాలను కలిగి ఉండాలని రోడ్డు భద్రత నియమాలను పాటించి వాహనాలను నడపాలని సూచించారు.యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు .గ్రామంలో ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తే తక్షనమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.సిసి కెమోరాలతో నేరాలను నియంత్రించవచ్చని వాటి ప్రముఖ్యతను గ్రామస్తులకు తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామస్తులు ఎలాంటి గొడవలకు తావివ్వకుండా ఉండాలని ఎవరైనా షరతులను ఉల్లంగిస్తే వారిపై చట్టపరమైనా చర్యలు తీసుకుంటామని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల పట్టివేత..

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:**కరెటు ట్రాన్స్పార్మర్‌లను పగులగొట్టి అందులో ఉన్న కాపర్ వైరును దొంగలించిన అంతరాష్ట్ర దొంగలను కూకునూర్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి జుడిషియల్ రిమాండ్‌కు తరలించగా మరో ముగ్గురు పరారీలో ఉన్నాట్లు శనివారం విలేకరుల సమావేశంలో పోలీస్ కమీషనర్ కేసుల వివరాలను వెల్లడించారు.కొండపాక మండల పరిధిలో ఉన్న కరెంట్ ట్రాన్స్పార్మర్ పగులగొట్టి అందులో ఉన్న కాపర్ వైరును దొంగలించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎఇఇచ్చిన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.గజ్వేల్ ఎసిపి నర్సింహులు ఆధ్వర్యంలో తోగుట సిఐ లతీఫ్,కూకునూర్‌పల్లి ఎస్ఐ శ్రీనివాస్,బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి,సిబ్బంది , టెక్నాలజి,స్పెషల్ టీంల ద్వారా నిందితులను పట్టుకున్నారు.నిందితులు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన మహమ్మద్ అజారుద్దీన్ (27) వృత్తి జెసిబి డ్రైవర్,మహమ్మద్ షాకీర్ (28) వృత్తిజెసిబి ఆపరేటర్‌లను అరెస్టు చేయగా తెలీమ్ ఖాన్,సలీమ్,అక్రమ్‌లు పరారీలో ఉన్నారు.నిందితుల వద్ద నుండి 272 కిలోల కాపర్ వైరు,రూ. 3,24,700 నగదు,మోటర్‌సైకిల్‌నుస్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన వంటేరు ప్రతాపరెడ్డి..



**ప్రజాపక్షం/మనోహరాబాద్:**మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామానికి చెందిన చింపుల బాలరాజు అనే వ్యక్తి కొంతకాలం క్రితం అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో మంజూరైన 55 వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి కూచారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్‌తో కలిసి శనివారం వారి క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలా ఉపయోగపడుతుందని అన్నారు. చెక్కు మంజూరు చేయించిన వంటేరు ప్రతాప్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధ్యత కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం బిసి రిజర్వేషన్లకు ఆమోదం పట్ల కాంగ్రెస్ నేతల సంబరాలు

**ప్రజాపక్షం / హుస్నాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరుగబోవు స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కలిపిస్తు తెలంగాణ ప్రభుత్వం శనివారం క్యాబినేట్ సమావేశంలో అమోదం తెలుపడం పట్ల కాంగ్రెస్ నేతలు శనివారం హుస్నాబాద్ పట్టణంలో అక్కన్నపేట చౌరస్తాలో ముఖ్య మంత్రి రెవంతు రెడ్డి ,బిసిమరియు రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు తో పాటు మంత్రి మండలికి చిత్రపటాలకు పాలభిషేకం చేసి , టపాసులు పేల్చీ మీఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, సహకార సంఘం చైర్మన్ బొల్లి శెట్టి శివయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మార్కెట్ కమీటి చైర్మన్ బంక చందు, కాంగ్రేస్ పార్టీ నాయకులు చిత్తారి రవిందర్, ఎగ్గడి ఐలయ్య, మున్సినల్ మాజీ ఫ్లోర్‌లీడర్ చిత్తారి పద్మరవిందర్‌పటేల్, బిసిసంఘం నాయకుడు సత్యానారయణ, మహిళ నాయకురాలు రజిత, వెన్న రాజు, వీరన్నమైదం శెట్టి, నర్సగౌడు, యువజన నాయకులు రమేశ్ నాయక్, తేజా, తో పాటు నాయకులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్‌తోనే బిసిలకు రాజ్యాధికారం

**ప్రజాపక్షం/కొండపాక:**,బిసిలు రాజకీయ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు అన్నారు.వెలికట్ట క్రాస్ రోడ్డు వద్ద శనివారం విలేకరులతో మాట్లాడారు.రానున్న పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయింపుతో ,బిసిలు రాజకీయ అభివృద్ధి చెందుతారన్నారు.,బిసిలకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో ,బిసిలు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు.వైఎస్ నుండి మొదలుకుని ఇప్పటి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి వరకు కాంగ్రెస్ పార్టీ ,బిసిలకు అండగా ఉంటుందని తెలిపారు.బిజెపి బిఆర్ఎస్ పార్టీలు ,బిసినినాదం ముసుగు,బిసిలకు అన్యాయం చేసిందని, కేవలం ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఒక ,బిసిబిడ్డను చేసిందని,,బిసి42 శాతం రిజర్వేషన్ కేటాయించడంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్, ,బిసిమంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

## జహీరాబాద్‌లో 13.68 లక్షల సిఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం //సంగారెడ్డి ప్రతినిధి:** వివిధ కారణాలతో అనారోగ్యానికి గురైన వారికి చికిత్స నిమిత్తం సీఎం రిలీప్ ఫండ్ అదుకుంటుందని కాంగ్రేస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ నేత డాక్టర్ ఎస్ ఉజ్వల రెడ్డి పేర్కొన్నారు. శనివారం జహీరాబాద్‌లో నియోజకవర్గానికి చెందిన 28 మందికి 13.68 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో అనారోగ్యానికి గురైన వారికి చికిత్స కోసం నిధులు మంజూరు చేస్తూ ఆదుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబిన్, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు పి.నర్సింహారెడ్డి, నాయకులు రాములు ,రాజశేఖర్ ,భీమయ్య తహరాబేగం, మల్లిఖార్జున్ రెడ్డి, నర్సింహరెడ్డి, ప్రతాప్ రెడ్డి ,జగదీశ్వర్‌రెడ్డి నథనియల్ హర్షవర్ధన్ రెడ్డి, అశ్విన్ పాటిల్ మల్లికార్జున్ అక్బర్, గోవర్ధన్ రెడ్డి, ఇమామ్, పటేల్, తదితరులు పాల్గొన్నారు.